క్లుప్తంగా

రామాలయంలో ప్రత్యేక పూజలు



చౌడేపల్లె: మండలంలోని కొండయ్యగారిపల్లె పంచాయతీ బిల్లేరు గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీరామాలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీసీతారామలక్ష్మణ హనుమాన్ విగ్రహాలను విశేషంగా అలంకరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. ఎంపీపీ రామమూర్తి పూజల్లో పాల్గొన్నారు. అర్చకులు ఆనందాచార్యులు తీర్థప్రసాదాలను అందజేశారు. సర్పంచ్ అనూరాధ, డీసీసీబీ మాజీ డైరెక్టర్ ఈప శ్రీనివాసులు ఉన్నారు.

శేష వాహనంపై లక్ష్మీనారాయణుడు



శాంతిపురం: కెనమాకులపల్లెలోని శ్రీలక్ష్మీనారాయణస్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం రాత్రి శ్రీస్వామివారు శ్రీదేవి, భూదేవి సమేతుడై శేషవాహనంపై పురవీధుల్లో విహరించారు. భక్తులు అడుగడుగునా కర్పూర నీరాజనాలు సమర్పించారు. ఆదివారం కల్యాణోత్సవం, గరుడోత్సవం జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు.

గాయపడిన వృద్ధురాలు మృతి



సాలమ్మ(ఫైల్)

సదుం: మండల కేంద్రంలో శుక్రవారం లారీ ఢీకొన్న ప్రమాదంలో గాయపడిన సాలమ్మ(62) మృతి చెందినట్లు హెడ్ కానిస్టేబుల్ చంద్రశేఖర్ శనివారం తెలిపారు. మండలంలోని ఎస్ఎం పల్లెకు చెందిన సాలమ్మ సంతకు వస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు కాంక్రీటు మిక్సర్ లారీ ఢీకొనడంతో తీవ్రంగా గాయపడిన విషయం తెలిసిందే. గాయపడ్డ ఆమెను కుటుంబ సభ్యులు తిరుపతి రుయాకు తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందింది. పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

వార్డు మెంబర్ రమేష్ మృతి



రమేష్ (ఫైల్)

రామకుప్పం: మండలంలోని ముద్దనపల్లెకు చెందిన పంచాయతీ వార్డు మెంబర్ శనివారం రమేష్ మృతి చెందారు. అనారోగ్యంతో తిరుపతిలోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. రమేష్ మృతి పట్ల ఎమ్మెల్సీ భరత్, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ విజలాపురం బాబురెడ్డి సంతాపం తెలిపారు. ఇంకా సంతాపం తెలిపిన వారిలో పార్టీ కోకన్వీనర్ చంద్రారెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు నితిన్ రెడ్డి, ఎంపీపీ సుబ్రమణ్యం, సర్పంచ్ సికిందర్, ఎంపీటీసీ మంజునాథ్, నేతలు ఏఆర్‌మంజునాథ్, సుధాకర్, మహదూర్, దినేష్, గంగాధరం, లోకేష్ ఉన్నారు.

గుండిశెట్టిపల్లె యువకులకు పురస్కారం



పురస్కారాలను అందుకున్న ఉమాపతి, పవన్‌కల్యాణ్

శాంతిపురం: సొన్నేగానిపల్లె పంచాయతీ గుండిశెట్టిపల్లెకు చెందిన పవన్ కల్యాణ్, ఉమాపతి సామాజిక సేవా కార్యక్రమాలకు గుర్తింపుగా పురస్కారాలను పొందారు. గ్లోబల్ ట్రిఎంఎఫ్ ఫౌండేషన్, కేంద్ర ప్రభుత్వ ఎంఎస్ఎంఈ సంయుక్తంగా శనివారం బెంగళూరులో నిర్వహించిన బిజినెస్ లీడర్‌షిప్ సమ్మిట్‌లో వీరు పురస్కారాలను అందుకున్నారు. ఎంఎస్ఎంఈ డెప్యూటీ డైరెక్టర్ గోపీనాథ్, డీఆర్‌డీఏ డైరెక్టర్ డాక్టర్ ప్రభాకరన్ చేతుల మీదుగా వీరు పురస్కారాలు అందుకున్నారు.

రన్ ఫర్ జీసస్



చిత్తూరు రూరల్: ఈస్టర్ పర్వదినాన్ని పురస్కరించుకుని చిత్తూరులో క్రైస్తవులు శనివారం రన్‌ఫర్ జీసస్ నిర్వహించారు. ఈ సందర్భంగా షర్మన్ పాఠశాల నుంచి నగర వీధుల్లో ర్యాలీ చేశారు. పాస్టర్ రెవరెండ్ డాల్విన్ క్రిస్టిదాస్, ఇమ్మానియేల్, ప్రకాష్, ప్రేమ్, జసింతా తదితరులు గుడ్‌ఫ్రైడే, ఈస్టర్‌ను ఉద్దేశించి మాట్లాడారు. కార్యక్రమంలో ఏపీ మొదలియార్ కార్పొరేషన్ చైర్మన్ బుల్లెట్ సురేష్ పాల్గొన్నారు.

జగనన్న పాలనలోనే సంక్షేమ లబ్ధి



వి.కోట: పథకాలను వివరిస్తున్న జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు



పలమనేరు మున్సిపాలిటీలో పార్టీ శ్రేణుల ప్రచారం



పలమనేరు: బయ్యప్పగారిపల్లెలో..



పుంగనూరు: చదళ్ల గ్రామంలో ..



పుంగనూరు పట్టణంలో సమాచార సేకరణ



గుడుపల్లె : యామగానిపల్లెలో..

వి.కోట: గతంలో ఎన్నడూ లేని విధంగా జగనన్న పాలనలో సంక్షేమాలు అందుకుంటున్నామని లబ్ధిదారులు స్పష్టం చేశారు. శనివారం మండలంలోని చింతమాకులపల్లె పంచాయతీ కాంచిమిట్టపల్లెలో ఎంపీపీ యువరాజ్‌తో కలసి జగనన్నే మా భవిష్యత్తు.. మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి జగనన్న ప్రభుత్వంలో జరుగుతున్న మేలును, చంద్రబాబు పాలనలో జరిగిన ఇబ్బందులు, మోసాలను వివరించారు. పథకాల అమలు ఎలా ఉందని ప్రజాభిప్రాయాన్ని సేకరించారు. తాము ఈ ప్రభుత్వంలోనే లబ్ధి పొందామంటూ జనం సంతోషంగా చెప్పారు. అనంతరం జెడ్పీ చైర్మన్ మాట్లాడుతూ ఏ ఇంటికి వెళ్లినా మళ్లీ జగనన్నే సీఎం కావాలని కోరుకుంటున్నారని తెలిపారు. సింగిల్ విండో చైర్మన్ గోపిరెడ్డి, సర్పంచ్ రామచంద్రప్ప, వైస్ సర్పంచ్ రమణప్ప, సచివాలయ కన్వీనర్లు, రమేష్, నాగరాజు, సుబ్బన్న, గృహసారథులు, వలంటీర్లు, నాయకులు పాల్గొన్నారు

పలమనేరు: పలమనేరు మున్సిపాలిటీ, మండలంలోని పలు సచివాలయాల పరిధిలో జగనన్నే మా భవిష్యత్తు.. మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం శనివారం జోరుగా సాగింది. సచివాలయాల కన్వీనర్లు, పార్టీశ్రేణులు, గృహసారథులు ఇంటింటికీ వెళ్లి ప్రజా మద్దతు కోరారు. వారి సమ్మతి మేరకు ఇళ్లకు స్టిక్కర్లను అతికించి ఐదు ప్రశ్నలకు సమాధానాలను విని ఫీడ్‌బ్యాక్ తీసుకున్నారు. ఈ కార్యక్రమానికి ప్రజలనుంచి సంపూర్ణ మద్దతు లభించింది. మున్సిపాలిటీలోని పలు వార్డుల్లో కౌన్సిలర్లు కోదండరామయ్య, రాజేష్, నాగరాజు తదితరుల ఆధ్వర్యంలో, రూరల్ మండలంలోని బయ్యప్పగారిపల్లి పంచాయతీ మండిపేట సచివాలయ పరిధిలో పార్టీ మండల కన్వీనర్ బాలాజీ నాయుడు, మొరం పంచాయతీలో వైస్ ఎంపీపీ గజేంద్రబాబు, కూర్మాయిలో చెంగమ్మ, జగన్‌మోహన్‌రెడ్డి, టి.వడ్డూరు పంచాయతీలో ఆత్మాచైర్మెన్ గోవిందురెడ్డి, మాధవరెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమాలు జరిగాయి

పుంగనూరు: మండలంలో ఎంపీపీ అక్కిసాని భాస్కర్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ అమరనాథరెడ్డి, సచివాలయాల కన్వీనర్ కొత్తపల్లె చెంగారెడ్డి ఆధ్వర్యంలో చదళ్ల, గుడిసెబండ, కపాడం మిట్టపల్లె గ్రామాల్లో జగనన్నే మా భవిష్యత్తు.. మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్నినిర్వహించారు. లబ్ధిదారుల నుంచి ప్రశ్నలకు సమాధానాలు సేకరించారు. పట్టణంలోని రహమత్‌నగర్‌లో రాయలసీమ జిల్లాల మైనారిటీ సెల్ ఇన్‌చార్జ్ ఫక్రుద్దీన్‌షరీఫ్, కౌన్సిలర్ సాజిదాబేగం, గోకుల్‌వీధిలో జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ అమ్ము, సచివాలయాల కన్వీనర్ వరదారెడ్డి ఇంటింటికీ వెళ్లి పథకాలను వివరించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ సీఆర్ లలిత, కౌన్సిలర్లు కొండవీటి కాంతమ్మ, అర్షద్‌అలీ, కిజర్‌ఖాన్, నయీంతాజ్, భారతి, గంగులమ్మ, విజయభారతి, ఆదిలక్ష్మి, రాఘవేంద్ర, రేష్మా ఆయా వార్డుల్లో కార్యక్రమం నిర్వహించారు. పార్టీ నాయకులు జయరామిరెడ్డి, నాగరాజారెడ్డి, చంద్రారెడ్డి యాదవ్, విజయభాస్కర్ రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, రాజేష్, మురళి, మహబూబ్ బాషా పాల్గొన్నారు.

పులిచెర్ల(కల్లూరు): మండలంలోని 106 రామిరెడ్డిగారిపల్లెలో శనివారం జగనన్నే మాభవిష్యత్తు–మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమంలోవైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొని ఇంటింటా కరపత్రాలు పంపిణీ చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు.చంద్రబాబు పాలనకు–వైస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనకు ఉన్న తేడాలను వివరించారు. నాయకులు రెడ్డీశ్వరరెడ్డి, ముర్వత్ బాషా, విజయభాస్కరరెడ్డి, లోకేశ్వరరెడ్డి, గోపీనాథ్‌రెడ్డి, భరత్‌రెడ్డి, శివారెడ్డి పాల్గొన్నారు.

చౌడేపల్లె: లద్దిగం గ్రామంలో శనివారం జగనన్నే మా భవిష్యత్తు.. మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. పార్టీనేతలు, సచివాలయ కన్వీనర్, గృహసారథులతో కలిసి సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి ఇంటిటికీ వెళ్లి పథకాలను వివరించారు. ఏ.కొత్తకోటలో సర్పంచ్ రిజ్వానా, ఎంపీటీసీ నాగరత్నల పార్టీ శ్రేణులతో కలిసి కార్యక్రమం నిర్వహించారు.

సోమల: నెల్లిమంద ఎగువపల్లెలో శనివారం జగనన్నే మా భవిష్యత్తు.. మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం జరిగింది. ఏఎంసీ మాజీ చైర్మన్లు అమాస మోహన్, నాగేశ్వరరావు ఇంటింటికీ వెళ్లి పథకాల అమలును వివరించారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం పనితీరుపై ప్రజాభిప్రాయాన్ని సేకరించారు. మండలంలో జరిగిన కార్యక్రమాల్లో ఎంపీపీ ఈశ్వరయ్య, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్ష ,ఉపాధ్యక్షులు గంగాధరం, నాగభూషణంరెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ రాశెట్టి మంజునాథ, వైస్ ఎంపీపీలు ప్రభాకర, సయ్యద్‌బాషా, సచివాలయ కన్వీనర్లు పాల్గొన్నారు.

సదుం: మండలంలోని 18 పంచాయతీల పరిధిలో జగనన్నే మా భవిష్యత్తు.. మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం శనివారం ఉత్సాహంగా సాగింది. కన్వీనర్లు, గృహ సారథులు, ప్రజాప్రతినిధులు, నాయకులు ఇంటింటికీ వెళ్లి పథకాలను వివరించారు. అభిప్రాయాలు సేకరించారు.

బైరెడ్డిపల్లె: మండలంలోని లక్కనపల్లె, బైరెడ్డిపల్లె, తీర్థం సచివాలయ పరిధిల్లో శనివారం జగనన్నే మా భవిష్యత్తు.. మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం జరిగింది. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి బైరెడ్డిపల్లె క్రిష్ణమూర్తి పార్టీ శ్రేణులతో ఇంటింటికీ వెళ్లి పథకాలను వివరించారు. టీడీపీ ప్రభుత్వం- నేటి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వ్యత్యాసాన్ని గమనించాలని కోరారు.

శాంతిపురం: కడపల్లి పంచాయతీలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ బుల్లెట్ దండపాణి, మఠం పంచాయతీలో వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ పెద్దన్న, చెంగుబళ్లలో పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ చంగప్ప ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులతో కలిసి కార్యక్రమంలో పాల్గొన్నారు.

గుడుపల్లె: మండలంలోని శెట్టిపల్లె, యామగానిపల్లె తదితర గ్రామాల్లో శనివారం జగనన్నే మా భవిష్యత్తు.. మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీపీ వరలక్ష్మి, జెడ్పీటీసీ కృష్ణమూర్తి ఇంటింటికీ వెళ్లి పథకాలు సక్రమంగా అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ రామకృష్ణ, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు రవి, సర్పంచ్ శ్రీనివాసులు, ఎంపీటీసీ ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



శాంతిపురం : కడపల్లిలో కరపత్రాల అందజేత



బైరెడ్డిపల్లె: శెట్టిపల్లెలో..



సదుం: ఎర్రాతివారిపల్లెలో..



సోమల: ఎగువపల్లెలో..



చౌడేపల్లె: లద్దిగంలో ..



కల్లూరు: 106 రామిరెడ్డిగారిపల్లెలో..

తులసీనాథం నాయుడుకు సత్కారం



సత్కారం అందుకుంటున్న తులసీనాథం నాయుడు

పలమనేరు: పట్టణానికి చెందిన తెలుగు సాహిత్య సాంస్కృతి సమితి అధ్యక్షుడు తులసీనాథం నాయుడిని తిరుపతికి చెందిన తెలుగు భాషోద్యమ సమితి నిర్వాహకులు శనివారం అక్కడి జరిగిన ఓ కార్యక్రమంలో సత్కరించారు. తెలుగు భాషకు ఆయన చేస్తున్న సేవలను గుర్తిస్తూ అభినందించారు. సమితి నిర్వాహకులు గంగవరం శ్రీదేవి, టెంకాయల దామోదరం, ఆచార్య గార్లపాటి దామోదర్ నాయుడు పాల్గొన్నారు.

టీచర్ పోస్టులను భర్తీ చేయాలి



మాట్లాడుతున్న బాబురెడ్డి

పలమనేరు: డీఎస్సీ నిర్వహించకపోవడంతో ఉపాధ్యాయులపై అదనపు భారం పడుతోందని, ఈ సమస్య పరిష్కారానికి వెంటనే డీఎస్సీ నిర్వహించాలని యూటీఎఫ్ రాష్ట్ర పూర్వ ప్రధాన కార్యదర్శి బాబురెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. శనివారం పట్టణంలోని బాలికోన్నత పాఠశాలలో యూటీఎఫ్ డివిజన్ సమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. సంఘ నాయకుడు మీగడ వెంకటేశ్వర్‌రెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్ ప్రకాష్, జిల్లా నాయకులు ప్రసన్నకుమార్, కృష్ణమూర్తి, గురుమూర్తి, పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

నియామకం



వెంకటరమణ

సోమల: బీసీ సేన పుంగనూరు నియోజకవర్గ కన్వీనర్‌గా మండలంలోని నెల్లిమంద పంచాయతీ చింతలవారిపల్లెకు చెందిన నడిగడ్డ వెంకటరమణ నియమితులయ్యారు. శనివారం మదనపల్లెలో జరిగిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు సొంతి నాగరాజు నుంచి ఈమేరకు నియామక పత్రం అందుకున్నారు. వెంకటరమణ మాట్లాడుతూ బీసీల సంక్షేమానికి కృషి చేస్తానని తెలిపారు.

అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయం



సంక్షేమ బావుటా బుక్‌లెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే వెంకటేగౌడ, జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు

- జెడ్పీచైర్మన్ శ్రీనివాసులు, ఎమ్మెల్యే వెంకటేగౌడ
- కొళత్తూరు పంచాయతీలో గడప గడపకు మన ప్రభుత్వం

పెద్దపంజాణి: రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగుతోందని ఎమ్మెల్యే వెంకటేగౌడ అన్నారు. శనివారం మండలంలోని కొళత్తూరు సచివాలయ పరిధిలోని నేలపల్లె, కొళత్తూరు, చదళ్లవారిపల్లె, గూబగుండ్లపల్లెలో జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులుతో కలసి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. 667 గృహాలకు వెళ్లి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను వివరించారు. సంక్షేమ బావుటా బుక్‌లెట్ అందజేశారు. ప్రజల సమస్యలు తెలుసుకుని వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అవినీతికి ఆస్కారం లేకుండా పథకాలను పారదర్శకంగా అమలు చేయడంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి దేశానికే ఆదర్శంగా నిలిచారని అన్నారు. మంచానికే పరిమితమైన రోగులకు ఇంటి వద్దనే వైద్య సేవలు అందించేందుకు ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని ప్రారంభించినట్లు ఆయన పేర్కొన్నారు. పేదల సంక్షేమమే లక్ష్యంగా నవరత్నాలతో పాటు పలు పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజా సంక్షేమమే పరమావధిగా సీఎం సుపరిపాలన అందిస్తుంటే ఓర్వలేక ప్రతి పక్షాలు అసత్య ఆరోపణలు చేస్తున్నాయని విమర్శించారు. రాష్ట్రం మరింత అభివృద్ధి పథంలో పయనించాలంటే రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీని ఆదరించాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డెప్ప, పలమనేరు మార్కెట్ కమిటీ చైర్మన్ హేమంత్ కుమార్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు సుష్మకీర్తి, పార్టీ పెద్దపంజాణి మండల కన్వీనర్ బాగా రెడ్డి, వైస్ ఎంపీపీలు జీడీ బాబు, అంజమ్మ, సింగిల్ విండో చైర్మెన్ ఓబుల్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ప్రహ్లాద, మండల కో–ఆప్షన్ సభ్యుడు రహంతుల్లా, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు హరినాథ్, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శులు తమ్మిరెడ్డి, మాకయ్య, ఏఎంసీ డైరెక్టర్లు, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఘనంగా అగ్నిగుండ ప్రవేశం





అగ్నిగుండ ప్రవేశం చేస్తున్న భక్తులు, తలపై టెంకాయ పగులగొడుతున్న పూజారి

బైరెడ్డిపల్లె: మండలంలోని నాగిరెడ్డిపల్లె సమీపంలో వెలసిన శ్రీసోమేశ్వరస్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం అగ్నిగుండ ప్రవేశం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వివిధ రకాల పుష్పాలతో అలంకరించిన మండపంపై స్వామి వారిని కొలువుదీర్చి ప్రత్యేక పూజలు చేపట్టారు. ఉపవాస దీక్షతో భక్తులు అగ్నిగుండ ప్రవేశం చేసి మొక్కుబడులు తీర్చుకున్నారు. అనంతరం పూజారులు మునివీరయ్యస్వామి, వీరభద్రస్వామి, లోకనాథంస్వామి ఆధ్వర్యంలో భక్తుల తలలపై కొబ్బరికాయలను పగులగొట్టారు. చుట్టు ప్రక్కల ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో విచ్చేసిన భక్తులతో ఆలయం వద్ద సందడి నెలకొంది.

వేడుకగా సీతారామ కల్యాణం



సదుం: ప్రత్యేకాలంకరణలో స్వామి,అమ్మవార్లు

సదుం: మండలంలోని బూరగమంద పంచాయతీ గాండ్లపల్లెలో శనివారం సాయంత్రం సీతారాముల కల్యాణోత్సవం వేడుకగా జరిగింది. వేద మంత్రోచ్ఛారణల నడుమ శాస్త్రోక్తంగా కల్యాణం నిర్వహించారు. అనంతరం గ్రామంలో ఊరేగింపు వైభవంగా జరిగింది. విశేష సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు. ఉభయదారులు చిన్నరెడ్డెప్ప, ఎల్లప్ప దంపతులు, ఉత్సవ కమిటీ సభ్యులు శంకరయ్య, పచ్చార్ల సుధాకర పాల్గొన్నారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు



వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్

శాంతిపురం: మండలంలోని కరేగౌనూరు వద్ద ఉన్న గ్రేసీ మరియా చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయంలో విద్యార్థులకు కుప్పం పీఈఎస్ ఆస్పత్రి సహకారంతో శనివారం ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. శిబిరంలో దాదాపు 300 మంది పిల్లలకు దృష్టి, వినికిడి సహా ఇతర ఆరోగ్య పరీక్షలను చేశారు. పీఈఎస్ వైద్యులు శ్రీధర్ ఆధ్వర్యంలో వైద్య బృందం సేవలను అందజేసింది. ట్రస్టు మేనేజర్ ఆరోక్యరాజ్, కార్యదర్శి జేసుమేరీ పాల్గొన్నారు.

నేడు పుష్పపల్లకి

పలమనేరు: మండలంలోని కొలమాసనపల్లెలో శ్రీలక్ష్మి చెల్వరాయస్వామి పుష్పపల్లకి సేవ ఆదివారం వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు, పాలేగారు వంశస్తులు శనివారం తెలిపారు. భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

నేడు విద్యుత్‌కు అంతరాయం

పులిచెర్ల(కల్లూరు): మండలంలోని మంగళంపేట సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా ఆదివారం ఉదయం 8 గంటల నుంచి 12 వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు ఏఈ పురుషోత్తం తెలిపారు. సబ్ స్టేషన్ పరిధిలోని వినియోగదారులు సహకరించాలని కోరారు.

నూతన కార్యవర్గం

పులిచెర్ల(కల్లూరు): ఎమ్మార్‌పీఎస్ పులిచెర్ల మండల నూతన కార్యవర్గాన్ని శనివారం సమితి నేత గురునాథం ఆధ్వర్యంలో పెద్దదళితవాడలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా సుందరయ్య, గౌరవ అధ్యక్షుడిగా దామోదర్‌ను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో లక్ష్మీదేవి, రెడ్డెప్ప, గురు, పురుషోత్తం, రమణ, సునీల్, సంజయ్ పాల్గొన్నారు.

89 పెద్దూరు–ఆంబూరు రోడ్డుకు ప్రతిపాదనలు



రోడ్డు ఏర్పాటు పనులను పరిశీలిస్తున్న అధికారులు

రామకుప్పం: మండలంలోని 89 పెద్దూరు నుంచి తమిళనాడు రాష్ట్రంలోని ఆంబూరును కలిపే అటవీ మార్గ రోడ్డుకు మహర్దశ వచ్చింది. ఈ రోడ్డు ఏర్పాటు పనులను శనివారం పంచాయతీరాజ్ అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ విజలాపురం బాబురెడ్డి మాట్లాడుతూ దీర్ఘకాలంగా అటవీ గ్రామ ప్రజల తీరని కోరికగా మిగిలిన ఆంబూరు రోడ్డు చిత్తూరు ఎమ్మెల్సీ భరత్ కృషితో ఏర్పాటు అవుతున్నట్లు తెలిపారు. 89 పెద్దూరు–ఆంబూరు రోడ్డు ఏర్పాటుపై మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ద్వారా సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి ఎమ్మెల్సీ భరత్ విన్నవించారని తెలిపారు. ఈ నేపథ్యంలో శనివారం పంచాయతీ రాజ్ శాఖ ఎస్ఈ చంద్రశేఖర్ రెడ్డి, ఈఈ రమణయ్య, ఏఈ మాధవనాయుడు పర్యవేక్షణలో రోడ్డు ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. అంచనా వ్యయం రూ.6.50 కోట్లతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు పేర్కొన్నారు. స్థానిక సర్పంచ్ మల్లిక, ఎంపీటీసీ సభ్యుడు వెంకటరమణ, నేతలు గోవిందప్ప, వెంకటేశు, కుట్టి, చంద్ర, శాంతమూర్తి, జయరాం పాల్గొన్నారు.

ఆలయ పునర్నిర్మాణ పనులు ప్రారంభం



పనుల ప్రారంభంలో గ్రామ పెద్దలు

కుప్పం: పట్టణ సమీపంలోని గుత్తార్లపల్లెలో వెలసిన స్వయంభు శ్రీప్రసన్న తిమ్మరాయస్వామి ఆలయ పునర్నిర్మాణ పనులు శనివారం శాస్త్రోక్తంగా ప్రారంభమయ్యాయి. పురాతన ఆలయం కావడంతో తరుచూ పనులు చేపట్టడం అర్థాతరంగా ఆగిపోతోంది. ఈసారి ఎలాగైన పూర్తి పనులు పూర్తి చేయాలని కృత నిశ్చయంతో గ్రామస్తులు ముందుకొచ్చారు. శ్రీమహా గణపతి, శ్రీ మహాలక్ష్మి విగ్రహాల ప్రతిష్ఠాపన పనులకు శ్రీకారం చుట్టారు. వేద పండితులు శ్రీబాలసుబ్రమణ్యం శాస్త్రి అధ్వర్యంలో పనులు ప్రారంభమయ్యాయి.

లయన్స్ క్లబ్ సేవలకు ప్రశంసలు



సదుం: లయన్స్‌క్లబ్ ప్రతినిధులకు బియ్యాన్ని అందిస్తున్న దాత

సదుం: స్థానిక లయన్స్ క్లబ్ సేవలను డిస్ట్రిక్ గవర్నర్ వినూత ప్రకాష్ అభినందించినట్టు రీజియన్ చైర్ పర్సన్ రాజారెడ్డి తెలిపారు. ఆమె సదుం క్లబ్‌ను అధికారికంగా శనివారం తనిఖీ చేసినట్టు చెప్పారు. ఈసందర్భంగా దాత అందించిన రూ.30 వేలు విలువ చేసే 20 బస్తాల బియ్యాన్ని రెండు వృద్ధాశ్రమాలకు, తలకోన ఆలయానికి అందించినట్టు చెప్పారు. కార్యక్రమంలో మనోజ్‌కుమార్‌రెడ్డి, చాముండేశ్వరయ్య, మల్లయ్య పాల్గొన్నారు.